## పట్టిక 2. టీకాలు చేసే పద్ధతి

| వయస్సు | వ్యాధి /టీకా పేరు | స్ట్రెయిన్ | మెతాదు | పద్ధతి |
|---|---|---|---|---|
| **హేచరీలో** | | | | |
| 1 వ రోజు | మారెక్స్ వ్యాధి | HVT | 0.20 మి. లీ. | మెడ చర్మం క్రింద (ఎస్. సి.) |
| **నర్సరీలో** | | | | |
| 5 వ రోజు | కొక్కెర (న్యూకాజిల్) వ్యాధి | లసోటా | ఒక చుక్క | కంటిలో |
| 14 వ రోజు | గంబోరో (IBD) | జార్జియా | ఒక చుక్క | నోటిలో |
| 21 వ రోజు | మశూచి | ఫౌల్ పాక్స్ | 0.20 మి. లీ. | ఐ. ఎం. / ఎస్. సి. ఇంజెక్షన్ |
| 28 వ రోజు | కొక్కెర (న్యూకాజిల్) వ్యాధి | లసోటా | ఒక చుక్క | కంటిలో |
| **పెరటిలో** | | | | |
| 9 వ వారం | కొక్కెర (న్యూకాజిల్) వ్యాధి | R2B | 0.50 మి.లీ. | ఎస్. సి. ఇంజెక్షన్ |
| 12 వ వారం | ఫౌల్ పాక్స్ (మశూచి) | ఫౌల్ పాక్స్ | 0.20 మి.లీ. | ఎస్. సి. ఇంజెక్షన్ |

## సరఫరా

**ఫలదీకరణము చెందిన గ్రుడ్లు:** ఘాగస్ యొక్క ఫలదీకరణము చెందిన గ్రుడ్లను ఈ డైరెక్టరేట్ నుంచి పొందవచ్చును. గ్రుడ్లు పొదుగు చేసే వరకు వీటిని చల్లని ప్రదేశంలో నిల్వ చేయాలి.

**ఒకరోజు వయస్సు గల కోడిపిల్లలు:** వీటిని పొందడానికి డబ్బును "ఐసిఎఆర్ యూనిట్ డిపిఆర్" పేర తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ద్వారా లేదా ముందస్తు నగదు చెల్లింపు ద్వారా మాత్రమే పొందగలరు. RTGS / NEFT ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు: సంప్రదింపు చిరునామా: డైరెక్టర్, ఐసిఎఆర్-డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్, రాజేంద్రనగర్, హైదరాబాద్-30 (టిఎస్), బ్యాంక్ పేరు: SBI, NIRD X రోడ్ బ్రాంచ్, ఖాతాదారు పేరు: "ICAR UNIT DPR", ఖాతా సంఖ్య: 52114970338, IFSC కోడ్: SBIN0020378. కరస్పాండెన్స్ కోసం దయచేసి మీ సంప్రదింపు చిరునామా, టెలిఫోన్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడిని అందించండి.

**బుకింగ్ కొరకు సంప్రదించవలసిన మరియు బుకింగ్ స్థితిని తెలుసుకోవడానికి:** హేచరీ, ఫోన్: 040-24018687, EPABX: 040-24015651, 24017000, Ext.: 113, 114 (పని రోజులలో మాత్రమే). Email: pdpoult@nic.in, dprhatchery@gmail.com, వెబ్ సైట్: www.pdonpoultry.org.



*ICAR- DPR Mobile App*


ఐసిఎఆర్ - కోళ్ళపరిశోధనా సంచాలనాలయం
రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030 (తెలంగాణ)
ఐఎస్ఓ - 9001-2015


# ఘాగస్

## (స్థానిక కోళ్ళు)








ఐసిఎఆర్ - కోళ్ళపరిశోధనా సంచాలనాలయం

ఐఎస్ఓ - 9001-2015

**స్థానిక** కోళ్ళ జాతులు ధృఢంగా, మాంసం మరియు గ్రుడ్లు మంచి రుచి కలిగి, రంగు-రంగుల ఈకలు కలగిన ప్రత్యేక లక్షణాల వల్ల ఇవి ఫ్రీ రేంజ్ (Free range), పెరటి కోళ్లు (Backyard) మరియు ఆర్ధ-అవధారణార్థక పద్ధతి (Semi-intensive systems) పెంపకంతో తక్కువ ఖర్చుతో వృద్ధి చెందగల సామర్థ్యం కలిగి వుంటాయి. ఈ జాతి కోళ్లు దేశవ్యాప్తంగా, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలలో చాలా ప్రజాదరణ పొందాయి. ఇతర వాటితో పోలిస్తే స్థానిక కోళ్ళ గ్రుడ్లకు మరియు మాంసం కోసం అధిక డిమాండ్ వుంటుంది. పెరటి వ్యవసాయం వలె గ్రామీణ గృహాలలో మరియు చుట్టుపక్కల స్థానిక కోళ్ళ పెంపకం జీవనోపాధిని మరియు భద్రతను అందిస్తుంది, ఎందుకంటే ఇది గ్రామీణ పేదలకు అనుబంధ ఆదాయ వనరుగా పనిచేస్తుంది, ముఖ్యంగా స్థానిక కోళ్లను పెంచుకునే మహిళలు మరియు పిల్లల కొరకు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి-కోళ్ళ పరిశోధనా సంచాలనాలయం (ఐసిఎఆర్-డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్) స్వచ్ఛమైన జాతి స్థానిక కోళ్ల డిమాండ్‌ను తీర్చడానికొరకు, స్థానిక కోళ్ళ జాతుల సేకరణ, గుణలక్షణాలు మరియు వాటి పరిరక్షణ మెరుగుదలపై ఈ పరిశోధన చేస్తుంది. ఈ కార్యక్రమం క్రింద సంస్థ వివిధ స్థానిక కోళ్ళ జాతులను సేకరించి పెంచుచున్నది. ఘాగస్ భారతదేశంలోని ముఖ్యమైన స్థానిక కోళ్ళ జాతులలో ఒకటి. ఇది మంచి పొదుగు (బ్రూడినెస్) సామర్థ్యం కలిగిన మధ్య తరహా కోడి. ఈ జాతికి చెందిన మగ కోళ్ళు మెరిసే నీలిరంగు, నల్ల తోక ఈకలు, ఛాతీ రెక్కల వద్ద మెరిసే నీలిరంగు నల్లటి ఈకలు మరియు మెడ వద్ద ఎర్రటి గోధుమ రంగు ఈకలు కలిగి వుంటాయి. ఆడ కోళ్ళలో ఎక్కువగా ముదురు గోధుమ రంగు నుండి లేత గోధుమ రంగు ఈకలు వుంటాయి. పే కోంబ్ (Pea comb) ప్రధానంగా కనిపిస్తుంది కానీ కొన్ని కోళ్ళలో సింగిల్ కోంబ్ (Single comb) కూడా గుర్తించబడింది. వీటి చెవులు ఎరుపు రంగులో వుంటాయి మరియు చర్మం పసుపు లేదా తెలుపు రంగులో ఉంటుంది. ఈ జాతి కోళ్ళను కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని కోలార్ జిల్లా నుండి సేకరించారు. ప్రస్తుతం ఈ జాతి కోళ్ళు ఈ సంస్థలో ఇంటెన్సివ్ సిస్టమ్ క్రింద సంరక్షించబడుతున్నాయి.

## ఘాగస్ పెంపకం యొక్క ప్రధాన ప్రయోజనం

ఇవి స్వచ్ఛమైన స్థానిక కోళ్ళు. అంటే రైతు ఘాగస్ యొక్క ఫలదీకరణము చెందిన గ్రుడ్లను ఉపయోగించి సహజమైన పొదుగుదల ద్వారా తరువాత తరం కోడిపిల్లలను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ స్థానిక కోళ్ళ యొక్క తాజా బ్యాచ్ కోడిపిల్లలను సేకరించడానికి వారు మళ్లీ మళ్లీ హేచరీకి రావాల్సిన అవసరం లేదు. ఘాగస్ కోళ్ళు అధిక పొదుగు సామర్థ్యం (బ్రూడినేస్) కలిగి వుంది మరియు అవి స్వయంగా వృద్ధి చెందగలవు. అంటే ఈ జాతి కోళ్ళు సహజమైన పొదుగుదల ద్వారా తమ సంతానం (కోడిపిల్లలను) సొంతంగా పొదిగి ఉత్పత్తి చేయగలవు.

## ఘాగస్ జాతి కోళ్ళ ప్రధాన లక్షణాలు



- ఆకర్షణీయమైన రంగు ఈకలు.
- మధ్యస్థమైన శరీర బరువు.
- ధృఢమైనవి మరియు ఒత్తిడి తట్టుకోగల సామర్థ్యం.
- పొడవాటి కాళ్ళు.
- ముదురు గోధుమ రంగు గ్రుడ్లను ఉత్పత్తి చేస్తుంది.
- ఘాగస్ కోళ్లు పొదిగే స్వభావం వల్ల ఇవి స్వయంగా పిల్లలను ఉత్పత్తి చేయగలవు.
- తక్కువ కొవ్వు మాంసం కలిగి ఉంటాయి.

### పట్టిక 1. ఘాగస్ కోళ్ల పనితీరు

| లక్షణం | ఫార్మ్ లో | ఫీల్డ్ లో★ |
|---|---|---|
| **శరీర బరువు** | | |
| 8 వారాలు, గ్రా | 400 – 450 | – |
| 20 వారాలు, కేజీ | 1.8 – 2.0 (మగ) | – |
| | 1.2 – 1.4 (ఆడ) | |
| 40 వారాలు, కేజీ | 2.6 – 2.8 (మగ) | 2.0 – 2.1 (మగ) |
| | 1.4 – 1.6 (ఆడ) | 1.2 – 1.4 (ఆడ) |
| మొదటి గ్రుడ్డు పెట్టే వయస్సు, రోజులు | 170 – 180 | 175 – 200 |
| గ్రుడ్ల ఉత్పత్తి 72 వారాల వరకు, సంఖ్య | 100 – 115 | 60 – 80 |
| **గ్రుడ్ల బరువు, గ్రా** | | |
| 40 వారాలు | 42 – 46 | 40 – 42 |
| 72 వారాలు | 46 – 48 | – |
| మాంసం దిగుబడి, % (డ్రెస్సింగ్ పర్సెంటేజ్) | 68 – 70 | – |
| పిల్లలు పొదిగే సామర్థ్యం, % | 85 – 92 | – |
| హ్యాచబిలిటీ (ఫలదీకరణము చెందిన గ్రుడ్లు), % | 90.80 | – |
| 20 వారాల వరకు బ్రతికే సామర్థ్యం, % | 85 – 90 | – |
| 21-40 వారాల వరకు బ్రతికే సామర్థ్యం, % | 90 – 95 | |

★రిపోర్టెడ్

## నర్సరీ నిర్వహణ



ప్రారంభపు ఆరు వారాల వయస్సు వరకు వీటికి బ్రూడింగ్ అవసరం ఉంటుంది. ఈ సమయంలో టీకాలు, ఆరోగ్య సంరక్షణ మరియు నిర్వహణ పద్ధతులు ఒకే వయస్సులో ఉన్న ఇతర కోడిపిల్లల మాదిరిగానే ఉంటాయి.

**దాణా:** పెంపకం సమయంలో అవసరమైన ఖనిజాలు, విటమిన్లు, సమతుల్య ఆహారం తప్పనిసరిగా ఇవ్వాలి. స్థానికంగా లభించే దాణా పదార్థాలైన మొక్కజొన్న, బాజ్రా, జొన్న, రాగి, నూకలు, తౌడు, పొద్దుతిరుగుడు పట్టి వేరుశెనగ పట్టి మొదలైన వాటిని ఉపయోగించి దాణా తయారు చేయవచ్చు. దీనిలో 2400 కిలో కేలరీలు ME (శక్తి) / కిలోలు, 18% ప్రోటీన్, 0.85% లైసిన్, 0.38% మిథియోనిన్, 0.7% క్యాల్షియం మరియు 0.35% ఫాస్పరస్ సమ పాళ్ళలో ఉండాలి. అన్ని కోడిపిల్లలకు శుభ్రమైన త్రాగు నీటిని నిరంతరం లభ్యమయ్యే రీతిగా చూసుకోవాలి.



**ఆరోగ్య సంరక్షణ:** ఘాగస్ కోళ్ళు ధృఢంగా వుండి మరియు కొన్ని బ్యాక్టీరియా పరాన్నజీవుల నుండి వ్యాధుల నిరోధకత శక్తిని కలిగి ఉంటాయి. అయినప్పటికీ, సరైన సమయంలో టీకాలు వేయడం ద్వారా సాధారణంగా వచ్చే వైరల్ వ్యాధులైన మారెక్స్, కొక్కెర వ్యాధి (న్యూకాజిల్) మరియు మశూచి (ఫౌల్ పాక్స్) వ్యాధుల నుండి వీటిని రక్షించాల్సిన అవసరం ఉంది (దయచేసి టీకా షెడ్యూల్ కోసం పట్టిక 2 చూడండి).